జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 11 ఆగస్టు 2026 పేజీలు : 8



# రోడ్లపై పశువులు వదిలితే చర్యలు



- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు
- 10 పశువులు పట్టివేత.. గోశాలకు తరలింపు

# ధళితులకు ఇందిరాగాంధీ ఒక ధైర్యం

- ధళితులుఏకమైతే కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ సర్కారే
- కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు సముచిత న్యాయం
- బిజెపి బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీలు
- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్,
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



## కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ 3 బ్లాకులను సింగరేణికి కేటాయించాలి



- ఏబీకేఎంఎస్-- బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్
- ఏళ్ల తరబడి నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తిని వెంటనే ప్రారంభించాలి
- కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి

# మంచిర్యాల యువతకు సువర్ణావకాశం.. సద్వినియోగం చేసుకోవాలి



- కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 60 రోజుల ఉచిత శిక్షణ
- పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, ఫారెస్ట్ ఉద్యోగాలకు ప్రత్యేక కోచింగ్ ఉచిత భోజనం, స్టడీ మెటీరియల్
- ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి ఫిజికల్ టెస్ట్ శిక్షణమంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

# నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల వేతనాలను కూడా పెంచాలి

**కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై రాస్తారోకో**



**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. ఏలాల్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు టి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల వేతనాలను కూడా పెంచాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజలు ఏకమై పోరాడిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, ప్రజలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలను రూపొందించడం దుర్మార్గమన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ ఉత్పత్తులకు సరైన మార్కెట్, రుణ విముక్తి వంటి సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, ప్రజా ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం, నిత్యావసర వస్తువుల ధరలను పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, పాత 44 కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని, రైతులకు పంటలకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మికులు, దేశానికి అన్నం పెడుతున్న రైతులు, కష్టజీవి ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న పాలకుల విధానాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "కార్పొరేట్లను కాపాడే విధానాలు క్విట్ ఇండియా.. ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు క్విట్ ఇండియా" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం.డి. అక్బర్ అలీ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఖలీందర్ అలీ ఖాన్, మిట్టపల్లి పౌలు, బోయపోతుల కొమురయ్య, మండల శ్రీనివాస్, రామన్న, దేవి పోచన్న, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్, పద్మావతి, రఫియా, శ్రీనివాస్, రజక సంఘం జిల్లా కార్యదర్శి పైరాల రాములు, రైస్ మిల్ హమాలీ యూనియన్ అధ్యక్షులు సురేందర్, రమేష్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. బ్రహ్మానందం, పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దొండ ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి, ఐఎఫ్‌టీయూ నాయకులు తిరుపతిరెడ్డి, జాఫర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మన్న, ఏఐకేకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగర్ల శంకర్, జిల్లా నాయకులు గంగయ్య, రాకేష్‌తో పాటు పలువురు కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

## బొగ్గు పెన్షనర్లకు సంబంధించిన వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధి బృందం**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసి వినతి**



**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):** బొగ్గు పెన్షనర్లకు సంబంధించిన వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధి బృందం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు . ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పులి రాజా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ రాజమ్ బల్లేవార్, కార్యాధ్యక్షుడు ఆర్.ఎస్. సింగ్ నేతృత్వంలో ప్రతినిధి బృందం కేంద్ర మంత్రిని కలిసి, ఫెడరేషన్ సమావేశం లో ఏకగ్రీవంగా ఆమోదించిన పలు తీర్మానాల ప్రతులను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా బొగ్గు పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు తీవ్రమైన సమస్యలను ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పెన్షన్ల చెల్లింపులో జరుగుతున్న జాప్యం వల్ల వేలాది మంది పదవీ విరమణ పొందిన బొగ్గు కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రతి నెలా పెన్షన్ నిర్ణీత సమయానికి పెన్షనర్ల ఖాతాల్లో జమ అయ్యేలా ప్రస్తుత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను మెరుగుపరచాలని కేంద్ర మంత్రి ని కోరారు . అదేవిధంగా ఫెడరేషన్ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఇతర ముఖ్యమైన తీర్మానాలు, బొగ్గు పెన్షనర్లకు సంబంధించిన దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, సంబంధిత శాఖలు మరియు అధికారులతో సమన్వయం చేసి చర్యలు చేపట్టాలని ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. బొగ్గు పరిశ్రమకు తమ జీవితాలను అంకితం చేసి పదవీ విరమణ పొందిన కార్మికులు వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కోసం పెన్షన్‌పై ఆధారపడుతున్నారని, అలాంటి సమయంలో పెన్షన్ చెల్లింపుల్లో జాప్యం జరగడం వల్ల వారి జీవనం ఇబ్బందికరంగా మారుతోందని ఫెడరేషన్ నాయకులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెన్షనర్ల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. ఫెడరేషన్ ప్రతినిధులు వివరించిన సమస్యలు, డిమాండ్లను కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సీరియస్‌గా విని, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు. బొగ్గు పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ ఫెడరేషన్ (భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు పులి రాజా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ రాజమ్ బల్లేవార్, కార్యాధ్యక్షుడు ఆర్.ఎస్. సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాలైనా రోడ్ల నిర్మాణం చేపట్టరా?

**కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించాలి**

**బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్న రాణి**

**హైటెక్ సిటీ రోడ్లపై వరి నాట్లు వేసి బీజేపీ మహిళా మోర్చా వినూత్న నిరసన**





**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని హైటెక్ సిటీ రోడ్ల దయనీయ పరిస్థితిపై బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. హైటెక్ సిటీ రోడ్లపై వరి నాట్లు వేసి ప్రభుత్వ, కార్పొరేషన్ అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అధ్వానంగా మారిన రోడ్లను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్న రాణి మాట్లాడుతూ.. హైటెక్ సిటీ రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ హైటెక్ సిటీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ రోడ్లపై నాట్లు వేసి వినూత్నంగా నిరసన తెలిపారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా హైటెక్ సిటీలో ఇప్పటి వరకు ఒక్క రోడ్డు కూడా నిర్మించలేదని పచ్చ స్వప్న రాణి విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నా హైటెక్ సిటీ రోడ్ల సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. హైటెక్ సిటీలో రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షం కురిసినప్పుడు రోడ్లపై భారీగా నీరు నిలిచి రహదారులు చెరువులను తలపిస్తున్నాయని, చిన్నపాటి వర్షానికే వాహనాలు రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించాలని ఆమె డిమాండ్ చేశారు. హైటెక్ సిటీలో రోడ్ల పరిస్థితిని పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న రోడ్ల నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన రోడ్లను నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. హైటెక్ సిటీ రోడ్ల సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజల తరఫున తమ పోరాటాన్ని కొనసాగిస్తామని బీజేపీ మహిళా మోర్చా నాయకులు తెలిపారు. ఈ వినూత్న నిరసన కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్న రాణి, కొండవీటి తిరుమల, భైరం లక్ష్మీ, తూటి సరస్వతి, జిట్టవేణి రేణుక, దాసరి పద్మ, సృజన, సుకన్య, వీణ తదితరులు పాల్గొన్నారు.

# పుంజాల శివశంకర్ సేవలు చిరస్మరణీయం

## బీసీలకు రిజర్వేషన్లు సాధించిన సామాజిక విప్లవకారుడు

## మున్నూరు కాపు సంఘం నాయకులు

## మంచిర్యాల లో ఘనంగా స్వర్గీయ పుంజాల శివశంకర్ 97వ జయంతి

**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజా జ్యోతి):** మున్నూరు కాపుల ముద్దుబిడ్డ, కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా, న్యాయవాదిగా, న్యాయమూర్తిగా వివిధ హోదాల్లో సేవలందిస్తూ బీసీలు, ఇతర వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి స్వర్గీయ పుంజాల శివశంకర్ విశేషంగా కృషి చేశారని మున్నూరు కాపు సంఘం నాయకులు కొనియాడారు. స్వర్గీయ పుంజాల శివశంకర్ 97వ జయంతిని సోమవారం మంచిర్యాల లో ఘనంగా నిర్వహించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ మున్నూరు కాపు సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు పటేల్ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి గాదె సత్యం, జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి కిషన్‌రావు ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబిలపు శ్రీనివాస్, గజ్జి రామయ్య, కార్యవర్గ సభ్యులు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాదె సత్యం, పెద్దపల్లి కిషన్‌రావు లు మాట్లాడుతూ, మున్నూరు కాపుల ఆణిముత్యంగా నిలిచిన పుంజాల శివశంకర్ బీసీలకు రిజర్వేషన్లు సాధించేందుకు కృషి చేసిన సామాజిక విప్లవకారుడని కొనియాడారు. బీసీలు, ఇతర వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ తరానికి ఆయన ఆదర్శవంతుడిగా, మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. బీసీ వర్గాలు ఆయన సేవలను ఎప్పటికీ మరువబోవని తెలిపారు. అదేవిధంగా కోకాపేటలోని మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన ప్రాంగణంలో నిర్వహించిన పుంజాల శివశంకర్ 97వ జయంతి సభలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తంరావు పటేల్ మాట్లాడుతూ దేశ అత్యున్నత రాజకీయాల్లో కీలక భూమిక పోషించిన స్వర్గీయ పుంజాల శివశంకర్ బీసీలకు రిజర్వేషన్లు సాధించడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. బీసీలు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. బీసీలకు, వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పుంజాల శివశంకర్ సేవలకు తగిన గుర్తింపుగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు నల్సార్ విశ్వవిద్యాలయానికి పుంజాల శివశంకర్ పేరు పెట్టాలని డిమాండ్



చేశారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాల తీరుపై పోరాటం చేస్తామని హెచ్చరించారు.సీనియర్ జర్నలిస్ట్, ట్రస్ట్ బోర్డు సభ్యులు రమేష్ హజారి మాట్లాడుతూ ఏది సాధించాలన్నా ఐకమత్యమే బలమని అన్నారు. మున్నూరు కాపులు ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులు, ఆత్మగౌరవం కోసం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు, అధికార ప్రతినిధి మంగళారపు లక్ష్మణ్ మాట్లాడుతూ పుంజాల శివశంకర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శివశంకర్ ఎన్నో త్యాగాలు చేశారని తెలిపారు. ప్రతి బిడ్డ ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఎప్పుడూ ఆకాంక్షించేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య పటేల్, ట్రస్ట్ బోర్డు సభ్యులు పన్నాల విష్ణువర్ధన్ పటేల్, గోపాల గణేష్ పటేల్, ఆవుల రామారావు పటేల్, ఇందూరి తిరుపతి పటేల్, చేవెళ్ల ప్రసాద్ పటేల్, ఆత్మగౌరవ సేన అధ్యక్షులు ఉగ్గే శ్రీనివాస్ పటేల్, కంటే సాయన్న పటేల్, స్వామి వివేక్ పటేల్, మాలి కరుణాకర్ పటేల్, మీరంపల్లి ప్రభాకర్ పటేల్, మీరంపల్లి సత్యం పటేల్, అనంతుల నవీన్ పటేల్, అరె క్రాంతి పటేల్, తోట రాజు పటేల్, చక్రం నాగరాజు పటేల్, అనికేత్ పటేల్, ప్రవీణ్ పటేల్, గోపాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందనలు



**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):**రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన 11 మంది క్రీడాకారులను మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మాట్లాడి వారి ఎంపిక వివరాలను తెలుసుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి మంచిర్యాల జిల్లాకు వన్నె తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న యువతను ప్రోత్సహించేందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, తైక్వాండో క్రీడాకారులు, వారి శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రం.. పశువుల కొట్టంగా మారుతోందా?

**గంగాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ ఆవుల సంచారం.. చిన్నారుల భద్రతపై ఆందోళన**

**పశువులను అదుపులో ఉంచకపోతే యజమానులకు జరిమానా విధిస్తామన్న 8వ వార్డు సభ్యుడు**



**ఆసిఫాబాద్ ఆగస్టు 10 ప్రజాజ్యోతి**చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ వారి ప్రాథమిక విద్యాభ్యాసానికి వేదికగా నిలవాల్సిన అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ పశువుల సంచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. గంగాపూర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం పరిసరాల్లో ఆవులు స్వేచ్ఛగా సంచరిస్తుండటంతో కేంద్రం పరిస్థితి పశువుల కొట్టాన్ని తలపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ఆవుల మంద తిరిగి వచ్చిన అనంతరం కొంతమంది పశువుల యజమానులు వాటిని తమ ఇళ్ల వద్ద కట్టకుండా స్వేచ్ఛగా వదిలేస్తున్నారని స్థానికుల ఆరోపణ. దీంతో ఆవులు గ్రామంలోని వీధులతో పాటు అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లోకి వచ్చి సంచరిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో కేంద్రం ప్రాంగణంలోనే తిరుగుతూ పరిసరాలను అపరిశుభ్రంగా చేస్తున్నాయని చెబుతున్నారు.

### చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం

అంగన్‌వాడీ కేంద్రానికి ప్రతిరోజూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలు తదితరులు వస్తుంటారు. ఇలాంటి ప్రదేశాల్లో పశువులు సంచరించడం వల్ల పేడ, మూత్రంతో పరిసరాలు కలుషిత మయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. దుర్వాసన తో పాటు ఈగలు, దోమలు పెరిగి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చిన్నారులు ఆడుకునే ప్రదేశాల్లో పశువులు సంచరించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని గ్రామస్తులు అంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రం పరిశుభ్రంగా, సురక్షితంగా ఉండాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

### యజమానులే బాధ్యత తీసుకోవాలి

పశువుల యజమానులు తమ ఆవులను బాధ్యతగా చూసుకోవాలని, గ్రామంలోకి వచ్చిన అనంతరం వాటిని ఎక్కడపడితే అక్కడ వదిలేయకుండా కట్టివేయాలని 8వ వార్డు సభ్యుడు రాజేష్ దుర్గం సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలలు, ప్రధాన వీధులు వంటి ప్రజలకు ఉపయోగపడే ప్రదేశాల్లో పశువులు సంచరించ కుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇకపై తమ పశువులను నిర్లక్ష్యంగా వదిలేస్తే గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం సంబంధిత యజమానులకు జరిమానా విధించే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని కాపాడటంతో పాటు చిన్నారులకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

### పంచాయతీ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

అంగన్‌వాడీ కేంద్రం పరిసరాల్లో పశువుల సంచారాన్ని అరికట్టేందుకు గ్రామ పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పశువుల యజమానులకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన అంశం కావడంతో అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. పశువులను యజమానులు బాధ్యతగా కట్టివేస్తే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు

# రోడ్లపై పశువులు వదిలితే చర్యలు

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

## 10 పశువులు పట్టివేత.. గోశాలకు తరలింపు

**మంచిర్యాల, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** రోడ్లపై పశువులు వదిలితే చర్యలు తీసుకుంటామని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు హెచ్చరించారు . ప్రజా రహదారులపై విచ్చలవిడిగా సంచరిస్తున్న పశువుల నియంత్రణకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ రహదారులపై సంచరిస్తున్న పశువులను పట్టుకుని గోశాలలకు తరలిస్తున్నారు. పశువులను రహదారులపై వదలకుండా వాటి యజమానులు తమ సొంత ప్రదేశాల్లో సురక్షితంగా ఉంచాలని ఇప్పటికే ఏడు రోజుల గడువుతో నోటీసులు జారీ చేసినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో పశువులను రోడ్లపై వదిలేయడం కొనసాగుతోంది. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగడంతో పాటు వాహనదారులు, పాదచారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు అన్నారు. ఈ క్రమంలో ఆగస్టు 9న మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ప్రజా రహదారులపై సంచరిస్తున్న 10 పశువులను పట్టుకుని గోశాలలకు తరలించారు. రహదారులపై పశువులను వదిలే యజమానులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పశువుల



యజమానులు తమ పశువులను తప్పనిసరిగా సొంత ప్రదేశాల్లోనే ఉంచాలని, ప్రజా రహదారులు, వీధులు, బహిరంగ ప్రదేశాల్లోకి వదలకూడదని సూచించారు. పశువుల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇకపై రహదారులు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తున్న పశువులను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే పట్టుకుని నిర్దేశిత గోశాలలకు తరలిస్తామని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పశువుల పట్టివేత, తరలింపు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సురక్షితమైన ట్రాఫిక్ నిర్వహణ కోసం పశువుల యజమానులు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

## ఘనంగా కేతిరెడ్డి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మంచిర్యాల, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ--3, 3ఏ గని సంఘం పిట్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేతిరెడ్డి సురేందర్ రెడ్డి కార్మికుల పక్షపాతిగా, వారి హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కేతిరెడ్డి సురేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి కేతిరెడ్డి సురేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్మికులు పరస్పరం కేక్ తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి తో పాటు గని సంఘం ఫిట్ కమిటీ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి లు, అణగారిన వర్గాలు అనేక రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉన్నది

### శ్రీరాంపూర్ ఏరియా బీసీ అసోసియేషన్ నాయకులు

### ఘనంగా "సత్యశోధక సమాజ్" సాంఘిక నాటిక

### పూలే దంపతుల జీవిత సందేశంతో కార్మికుల్లో సామాజిక చైతన్యం

**మంచిర్యాల, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** సమాజంలోని వెనుకబడిన తరగతులు, అణగారిన వర్గాలు ఇప్పటికీ అనేక రంగాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా బీసీ అసోసియేషన్ నాయకులు అన్నారు . ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చినప్పుడే సమాజం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని, విద్యతో వికసించే సమాజాన్ని నిర్మించడమే మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలకు నిజమైన నివాళి అని అన్నారు. పూలే దంపతులు చూపిన మార్గంలో విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని గోదావరి ఫంక్షన్ హాల్, సీఈఆర్ క్లబ్ నస్పూర్ కాలనీలో ఆదివారం సాయంత్రం మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత సందేశాన్ని ప్రతిబింబించే "సత్యశోధక సమాజ్" సాంఘిక నాటిక ప్రదర్శన ఘనంగా, విజయవంతంగా జరిగింది. రాత్రి వరకు కొనసాగిన ఈ నాటికను శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఆసక్తిగా వీక్షించారు. సుమారు గంటన్నర పాటు సాగిన నాటికలో 18వ శతాబ్దపు సమాజంలో నెలకొన్న అస్పృశ్యత, బాల్యవివాహాలు, వితంతువుల దుస్థితి, వితంతు వివాహాల అవసరం, బ్రాహ్మణాధిపత్యం, మహిళలపై వివక్ష, స్త్రీ విద్యపై ఆంక్షలు, విద్య ప్రాముఖ్యత, అజ్ఞానంపై పోరాటం, సామాజిక సమానత్వం వంటి అనేక కీలక అంశాలను కళాకారులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతులు సమాజంలోని వెనుకబడిన, అణగారిన వర్గాలతో పాటు మహిళల అభ్యున్నతి కోసం తమ జీవితాలను అంకితం చేసి, విద్యే సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధమని చాటి చెప్పిన తీరును నాటికలో అద్భుతంగా ఆవిష్కరించారు. ముఖ్యంగా



మహిళలకు విద్య అందించేందుకు సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం, సామాజిక అసమానతలు, కుల వివక్ష, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే సాగించిన ఉద్యమాన్ని కళాకారులు తమ నటన ద్వారా ప్రేక్షకులకు వివరించారు. అప్పటి సామాజిక పరిస్థితులను ప్రతిబింబించే సన్నివేశాలు ప్రేక్షకులను ఆలోచింపజేయడంతో పాటు సామాజిక చైతన్యాన్ని కలిగించాయి. "విద్యతోనే వికాసం -- విద్యతోనే సమాజ అభ్యున్నతి" అనే సందేశాన్ని నాటిక బలంగా చాటిచెప్పింది. విద్య అందరికీ అందుబాటులోకి వచ్చినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని, అజ్ఞానం, వివక్ష, అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని నాటిక ద్వారా తెలియజేశారు. పూలే దంపతుల ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని పలువురు అన్నారు. సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో అభ్యుదయ అకాడమీ ద్వారా సింగరేణిలోని వివిధ ఏరియాల్లో దశలవారీగా ఈ నాటిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు సామాజిక చరిత్ర, సమానత్వం, విద్య, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటి వరకు సింగరేణిలోని వివిధ ఏరియాల్లో జరిగిన ప్రదర్శనలతో పోలిస్తే శ్రీరాంపూర్ ఏరియా నుంచి అత్యధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ప్రేక్షకులుగా హాజరు కావడం విశేషంగా నిలిచింది. ఇది శ్రీరాంపూర్ ఏరియా కార్మికుల్లో



సామాజిక చైతన్యం, చారిత్రక అంశాలపై ఉన్న ఆసక్తికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఎస్.ఓ.టు జీఎం కృష్ణ ప్రసాద్, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, ఏజీఎం (సివిల్) ఆనంద్, గుర్తింపు సంఘం నాయకులు ఎస్.కె. బాజీ సైదా, బద్రి బుచ్చయ్య, బీసీ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్, మారుతి, ఎస్సీ--ఎస్టీ అసోసియేషన్ నాయకులు, ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. నాటిక ప్రదర్శనను ఆద్యంతం ఆసక్తిగా వీక్షించిన ప్రేక్షకులు కళాకారుల నటనను అభినందించారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల జీవిత చరిత్రను నాటిక రూపంలో నేటి తరానికి పరిచయం చేయడం ద్వారా కార్మికులు, ఉద్యోగులు, యువతలో మరింత సామాజిక చైతన్యం పెంపొందుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో హాజరై సహకరించిన శ్రీరాంపూర్ ఏరియా కార్మికులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులకు సింగరేణి కాలరీస్ బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, గుర్తింపు సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ 3 బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

## ఏబీకేఎంఎస్--బీఎంఎస్ కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్

## ఏళ్ల తరబడి నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తిని వెంటనే ప్రారంభించాలి

## కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి



**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):** కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బొగ్గు బ్లాకులను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించి, ఏళ్ల తరబడి నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తిని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) కార్యదర్శి, నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యులు పి. మాధవ నాయక్ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కోరారు. హైదరాబాదులో మంత్రి కిషన్ రెడ్డి తో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్--బీఎంఎస్) నాయకులు సమావేశం అయ్యారు. మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కేలా చొరవ చూపిన కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డికి సింగరేణి కార్మికుల తరఫున పి. మాధవ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. అదే తరహాలో కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బొగ్గు బ్లాకుల విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకుని సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చినట్లు మాధవ నాయక్ తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి యాజమాన్యాన్ని ఈ బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియలో పాల్గొనకుండా అడ్డుకుని, ప్రైవేట్ సంస్థలకు కేటాయించే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని మాధవ నాయక్ ఆరోపించారు. సింగరేణికి కొత్త గనులు అందుబాటులోకి రాకపోవడంతో ఇప్పటికే ఉన్న గనుల్లో బొగ్గు నిల్వలు తగ్గిపోతున్నాయని, కొన్ని గనులు మూసివేత దశకు చేరుకోవడంతో ఈ ఏడాది సుమారు 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తగ్గే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సంస్థ భవిష్యత్తు, కార్మికుల ఉద్యోగ భద్రతను దృష్టిలో పెట్టుకుని సింగరేణికి కొత్త బొగ్గు గనులు అందుబాటులోకి తీసుకురావడం అత్యవసరమన్నారు. ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బ్లాకుల్లో ఇప్పటివరకు బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కాకపోవడానికి భూసేకరణ సమస్యలు, చట్టపరమైన వివాదాలు, గిరిజన ఏజెన్సీ ప్రాంతాలకు సంబంధించిన నియంత్రణలు, స్థానిక సమస్యలు, వివిధ అనుమతుల్లో జాప్యం వంటి కారణాలు ఉన్నాయని మాధవ నాయక్ పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి ఉపయోగంలోకి రాని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే సంస్థ వద్ద ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు, భారీ యంత్రాలు, రవాణా వ్యవస్థలు, స్థానిక భౌగోళిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తికి పుట్టినిల్లుగా పేరుగాంచిన ఇల్లందు ప్రాంతం నేడు కొత్త గనులు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోందని మాధవ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గనులు తగ్గిపోవడంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీ చేస్తున్నారని, దీంతో స్థానిక ప్రజల ఉపాధి అవకాశాలతో పాటు ఆ ప్రాంత ఆర్థిక వ్యవస్థ కూడా దెబ్బతింటోందన్నారు. కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే ఇల్లందు ప్రాంతానికి సమీపంలోని బొగ్గు వనరులను వినియోగించుకోవడంతో పాటు కార్మికులకు ఉద్యోగ భద్రత, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ బ్లాకులు సింగరేణికి లభిస్తే ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలు, భారీ యంత్రాలు, రవాణా వ్యవస్థలను వినియోగించుకోవడంతో పాటు సమీపంలోని ఖాళీ గని ప్రాంతాలను ఓవర్‌బర్డెన్ డంపింగ్‌కు ఉపయోగించుకోవచ్చని, తద్వారా భూసేకరణ సమస్యలు, వ్యయాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని మాధవ నాయక్ తెలిపారు. బొగ్గు ఉత్పత్తి పెరిగితే దక్షిణ భారత విద్యుత్ కేంద్రాలకు నిరంతర బొగ్గు సరఫరా బలోపేతం అవుతుందని, సింగరేణి ఉద్యోగుల భద్రతతో పాటు రాష్ట్ర, దేశ ఆర్థిక ప్రయోజనాలు పెరుగుతాయన్నారు. ఇటీవల మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు సింగరేణికి దక్కేలా కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి చూపిన చొరవను స్వాగతిస్తున్నామని మాధవ నాయక్ తెలిపారు. అదే విధంగా కోయగూడెం ఓసీ-3, జేవీఆర్ ఓసీ-3 బొగ్గు బ్లాకుల ప్రస్తుత కేటాయింపులపై సమగ్ర సమీక్ష నిర్వహించి, చట్టపరంగా సాధ్యమైన విధానాల ప్రకారం అవసరమైతే డీ-అలోకేషన్ చేసి, పునఃకేటాయింపు లేదా పునఃవేలం ద్వారా సింగరేణికి అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. "సింగరేణి బొగ్గు ఉత్పత్తికి పుట్టినిల్లైన ఇల్లందు ప్రాంతాన్ని కాపాడుకోవాలి. సంవత్సరాల తరబడి ఉపయోగంలోకి రాని బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే బొగ్గు ఉత్పత్తితో పాటు కార్మికుల ఉద్యోగ భద్రత, స్థానిక ప్రజల ఉపాధి, సింగరేణి భవిష్యత్తు బలోపేతం అవుతుంది. మణుగూరు పీకే ఓసీ-2 డిప్‌సైడ్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్టు తరహాలో ఈ రెండు బ్లాకుల విషయంలోనూ కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి చొరవ తీసుకుని సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలి" అని పి. మాధవ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీకేఎంఎస్ వర్కింగ్ కమిటీ సభ్యులు పులి రాజారెడ్డి, ఎస్సీఎంకేఎస్ అధ్యక్షులు అప్పాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమార్‌స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జీవీ కృష్ణారెడ్డి, కోశాధికారి సాయి వేణి సతీష్, ఇల్లందు ఏరియా కార్యదర్శి లీలా కృష్ణ, భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షులు సుజేందర్, భూపాలపల్లి కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిరంలో అవినీతి కనిపిస్తలేదా...?

**--అవినీతి, అక్రమాలే బీజేపీ సిద్ధాంతం అని విజిత్ రావు విమర్శలు.**



**లక్షెట్టిపేట, ఆగస్టు 10(ప్రజాజ్యోతి ):** అయోధ్య రామమందిరం నిర్మాణంలో జరిగిన అవినీతి బీజేపీ నాయకులకు కనిపించడం లేదా? అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు ప్రశ్నించారు సోమవారం పట్టణంలోని ఐబీ విశ్రాంత భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు చేసిన అభివృద్ధి పనులు బీజేపీ నాయకులకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. దేశంలోని అవినీతి, అక్రమాలే బీజేపీ గొప్పతనాన్ని సూచిస్తుందన్నారు. వాట్సాప్ యూనివర్సిటీ, అంధ భక్తులు బీజేపీ నాయకులుగా చలామణి అవుతున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో చదువు, భక్తి, ఐక్యత ఉన్నచోట బీజేపీ అధికారంలో లేదని వివరించారు. గత 30 ఏండ్లుగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి బీజేపీ నాయకులకు కనిపించడం లేదని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలను అజ్ఞానంలో ఉంచి రాజ్యమేలాలని చూస్తోందన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కోట్ల నిధులు వెచ్చించి రోడ్లు, మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసిన ఘనత దివాకర్ రావుదేనని గుర్తు చేశారు. జిల్లా ఏర్పాటు, మెడికల్ కాలేజ్ లాంటి నిర్మాణాలు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి అని వివరించారు. అంతకుముందు మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు మాట్లాడుతూ ఎరువులు ధరలు పెంచి రైతుల నడ్డి విరిచింది బీజేపీ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు. 25 ఏండ్ల కిందటి పరిస్థితిని మరచిపోయి మాట్లాడటం బీజేపీ నాయకునికే చెల్లుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎమ్మెస్ చైర్మన్లు తిప్పని లింగన్న, కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ తిరుపతి, నాయకులు పురుషోత్తం, చాంద్, ప్రభాకర్, బాపు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురావేయాలి



**బాసర ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా ప్రతి ఇంటా జాతీయ జెండా ను ఎగురావేయాలని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ పిలుపునిచ్చారు. సోమవారం భైంసా లో తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో దేశ భక్తిని చాటెందుకు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.. ఈ నెల 13 న భైంసాలో నిర్వంచే తిరంగా ర్యాలీ లో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పీ.ఎస్.హెడ్మాస్టర్ లను రెండవ ఎంఇఓ గా నియమించాలి



**బోథ్, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను రెండవ ఎం.ఇ.ఓ గా నియమించాలని మండలంలోని దన్నూరు బి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల జిల్లా అధ్యక్షులు రావుల శంకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ స్థానం లో వేరే టీచర్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతి గదికి ఒక్క ఉపాధ్యాయుడు నీ నియమించాలని అన్నారు. 24 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన సెకండరీ గ్రేడ్ టీచర్ లను పిఎస్ హెడ్మాస్టర్లు గా ప్రమోషన్ కల్పించి, ప్రాథమిక పాఠశాల లను బలోపేతం చేయాలన్నారు.ప్రాథమిక పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల కు ప్రీ ప్రైమరీ స్కూల్ ను ఏర్పాటు చేస్తూ, కంప్యూటర్ విద్యను కల్పిస్తూ అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.మన ఊరు – మన బడి లో ఎంపిక అయిన స్కూల్ లకు రావాల్సిన డబుల్ డెస్క్ బెంచి లను వెంటనే ఆ పాఠశాలల కు అందించాలని డిమాండ్ చేశారు.. సర్వశిక్ష అభియాన్ లో ఎస్ ఓ లుగా పి. ఎస్. హెడ్మాస్టర్ లకు అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెల మోహన్, పిస్.హెచ్.ఎం.లు అమరెంధర్, ఈశ్వర్, గంగారాం, రజిత, నర్సింహదాస్ తదితరులున్నారు

## ఎమ్మెల్యేను కలిసిన ముధోల్ తాలూకా అన్న బాహు సాటే కమిటీ

**ఎస్సీ సర్పంచ్ లు ఉప సర్పంచ్ ఫోరం భేటీ**

**నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే**



**బాసర ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ముధోల్ తాలూకా అన్నబహు సాటే నూతన కార్యవర్గ సభ్యులతో పాటు ఎస్సీ సర్పంచ్ ఉప సర్పంచ్ ఫోరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రామారావ్ పటేల్ కలిశారు. ఈ సందర్భంగా వారు మన సమస్యలను విన్నవించారు. రాజకీయాల్లో తమకు ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా కమ్యూనిటీ హాల్ లకు నిధులు ఇవ్వాలని కోరారు. దీంతో పాటు పలు అంశాలను ఎమ్మెల్యేతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదిగల సంక్షేమానికి తనవంతుగా పాటుపడతామని, నూతన కమిటీ సమాజ సేవకు పాటుపడాలని సూచించారు. అనంతరం నూతన ఎన్నికైన అధ్యక్షులు, కమిటీ కార్యవర్గాన్ని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలోమాజీ ఎం. పి. పి. రజాక్,అన్న బహు సాటే కమిటీ తాలూకా అధ్యక్షులు నమత్కర్ దిగంబర్, ఉపాధ్యక్షులు గంగాధర్, ప్రధాన కార్యదర్శి గోనేకర్ శంకర్, గౌరవ అధ్యక్షులు ఇబిద్ కర్ ఆనంద్, కోశాధి కారి కొడగంటి శంకర్, ఎస్సీ సర్పంచ్ లు ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు షెల్కె ఆనంద్, గౌరవ అధ్యక్షులు నాగలక్ష్మి వినోద్, ఉపాధ్యక్షులు సిర్మాన్ గీతా మహేందర్ ప్రధాన కార్యదర్శి జే గజేందర్, కార్యదర్శులు లక్ష్మణ్, గోనేకర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే లక్ష్యంగా కార్యకర్తగా ఎదిగిన నేత

**నేడు కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన సండే హనుమంతు**



**కొమరం భీమ్ జిల్లా బ్యూరో ప్రతినిధి (వాంకిడి) ఆగస్టు 10 ప్రజా జ్యోతి** ప్రజల కోసం సేవ చేయాలన్న సంకల్పంతో చిన్ననాటి నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ జెండాను మోసిన సాధారణ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సండే హనుమంతు అంచెలంచెలుగా ఎదిగి నేడు కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం కిరిడీ గ్రామపంచాయతీకి చెందిన సెండే హనుమంతు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కార్యకర్తగా మంచి గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రజాసేవ పార్టీ బాధ్యతలు మండల అభివృద్ధి తదితర అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు

**ప్రశ్న: రాజకీయాల్లోకి రావడానికి ప్రధాన కారణం ఏమిటి ?**

**సండే హనుమంతు:**

చిన్ననాటి నుంచే ప్రజల సమస్యలను దగ్గరగా చూస్తూ పెరిగాను. పేదలు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చాను. పదవుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీ కార్యకర్తగా పనిచేయడం ప్రారంభించాను

**ప్రశ్న: కార్యకర్త స్థాయి నుంచి మండల జనరల్ సెక్రటరీగా ఎదిగిన మీ ప్రయాణం ఎలా సాగింది ?**

ఇది ఒక్కరోజులో వచ్చిన అవకాశం కాదు. ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, నాయకులు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించాను. ప్రతి కార్యకర్తకు గౌరవం ఇస్తూ ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేశాను. నా కష్టాన్ని గుర్తించి పార్టీ నాయకత్వం ఈ బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉంది

**ప్రశ్న: కొత్త బాధ్యతల్లో మీ ప్రధాన లక్ష్యం ఏమిటి ?**

మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం నా ప్రధాన లక్ష్యం. ముఖ్యం గా గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, ఉపాధి వంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తాను

**ప్రశ్న: ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటి**

ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను. సమస్య ఏదైనా నా దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తాను. ప్రజాసేవలో నిబద్ధత, నిజాయితీతో ముందుకు సాగుతాను. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నా బాధ్యత

**ప్రశ్న: పార్టీ కార్యకర్తలకు మీ సందేశం ?**

కార్యకర్తలే పార్టీకి బలం. ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగాలి. వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా పార్టీ కోసం ఐక్యంగా పనిచేస్తే ప్రజల్లో మరింత విశ్వాసం ఏర్పడుతుంది. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ నాయకత్వం తప్పకుండా గుర్తింపు ఇస్తుంది

**ప్రశ్న: మీ రాజకీయ ప్రస్థానంలో మీకు స్ఫూర్తి ఎవరు?**

ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకులు నాకు స్ఫూర్తి. ముఖ్యంగా సాధారణ కార్యకర్తగా ప్రారంభించి ప్రజల మద్దతుతో ఉన్నత స్థాయికి ఎదిగిన నాయకుల ప్రస్థానం నాకు ప్రేరణనిస్తుంది. ప్రజల ఆశీర్వాదమే నా రాజకీయ ప్రయాణానికి ప్రధాన బలం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సండే హనుమంతు తెలిపారు. తనకు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. సాధారణ కార్యకర్తగా ప్రారంభమైన తన రాజకీయ ప్రస్థానం నేడు మండల స్థాయి బాధ్యతకు చేరుకోవడం వెనుక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సహకారం ఉందని పేర్కొన్నారు

# క్విట్ ఇండియా స్ఫూర్తితో.. జైల్ భరో

**సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల భారీ ర్యాలీ**

**ఆసిఫాబాద్ బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోకో**



**ఆసిఫాబాద్, ఆగస్టు 10 ప్రజాజ్యోతి** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పోరుబాట పట్టారు. సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్ నుంచి బస్టాండ్ ఏరియా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో నాయకులు, పోలీసుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జి కామ్రేడ్ భూపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని, రైతు రుణమాఫీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి సంవత్సరానికి 100 రోజుల పని హామీని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అంత్యోదయ కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న 35 కిలోల బియ్యాన్ని యథాతథంగా కొనసాగించాలని, విద్యుత్ రంగ ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని కోరారు. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఐక్యంగా పోరాడాలని భూపాల్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజేందర్, ఉపాధ్యక్షులు బాలకిషన్, శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి వెలిశాల కృష్ణమాచారి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, ఐఎఫ్‌టీయూ నాయకులు చాంద్‌పాషా, టీయూసీఐ నాయకులు తిరుపతి, ఐద్వా జిల్లా సంయుక్త కార్యదర్శి నంది పద్మతో పాటు సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారాలకు ప్రజలే బుద్ధి చెబుతారు

### కాంగ్రెస్‌లో ఎలాంటి విభేదాలు లేవు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

### నేటి నుంచి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో తాగునీటి సరఫరా

**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు ఉన్నాయని, కాంగ్రెస్ కార్పొరేటర్లు తనను విడిచి వెళ్లనున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో విభేదాలు ఉన్నట్లు ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, ఇలాంటి ప్రచారాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. అలాగే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు నేటి నుంచి తాగునీటి సరఫరా జరగనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో పాటు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు అంశాలపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలై నెలలో నిరుద్యోగులకు శుభవార్త అందిస్తూ 7,437 పోలీస్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారని ఎమ్మెల్యే తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన యువత పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే ప్రక్రియను ఈ నెల 16వ తేదీలోగా పూర్తి చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుల ప్రక్రియలో యువతకు సహకరించేందుకు రిటైర్డ్ పోలీస్ అధికారి నాగార్జున స్పానర్ రూపంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. పోలీస్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంచిర్యాల పట్టణంలోని వెంకటేశ్వర్లు థియేటర్ చౌరస్తా వద్ద ఉన్న టీటీడీ మండపంలో ఆగస్టు 20వ తేదీ స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి రోజు నుంచి ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు. తన తండ్రి స్వర్గీయ కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండు నెలల పాటు శిక్షణ కొనసాగుతుందని, అభ్యర్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సదుపాయం కూడా కల్పించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న మంచిర్యాల జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



**ప్రభుత్వ విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం...**

మంచిర్యాల కాలేజీ రోడ్డులోని పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో మంచిర్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందించేందుకు హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సెంట్రలైజ్ కిచెన్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల కోసం ఇంత మంచి కార్యక్రమాన్ని మంచిర్యాల నియోజకవర్గానికి అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ప్రేమ్ సాగర్ రావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తొలుత విద్యార్థులకు టిఫిన్ పంపిణీ ప్రారంభమవుతుందని, అనంతరం దసరా వరకు మధ్యాహ్న భోజనం పంపిణీ కూడా కొనసాగుతుందని చెప్పారు. దసరా తర్వాత ఈ కార్యక్రమాన్ని చెన్నూర్‌లో అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మినహా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఈ టిఫిన్, మధ్యాహ్న భోజన పథకం వర్తిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య–మహేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పెంట రజిత, పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గజ్జల హేమలత, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల ఆణిముత్యం పుంజాల శివశంకర్

### మంచిర్యాల నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్

### మంచిర్యాల లో ఘనంగా 97వ జయంతి వేడుకలు

### సేవలను స్మరించుకున్న కుల బంధువులు



**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మున్నూరు కాపుల ఆణిముత్యం, బీసీలకు రిజర్వేషన్లు సాధించేందుకు కృషి చేసిన సామాజిక విప్లవకారుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్ 97వ జయంతి వేడుకలను సోమవారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్ పాల్గొని పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంజాల శివశంకర్ బీసీలు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం, బీసీల అభ్యున్నతికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు చిట్ల సత్యనారాయణతో పాటు సంఘం నాయకులు, కుల బంధువులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. పుంజాల శివశంకర్ జీవిత విశేషాలను, సమాజానికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. బీసీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పుంజాల శివశంకర్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, బీసీల అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పలువురు పిలుపునిచ్చారు.

# మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### విద్యార్థులకు అవగాహన కల్పించిన ప్రకృతి మిత్ర వ్యవస్థాపకులు గుండేటి యోగేశ్వర్

### ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవం

**మంచిర్యాల, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ప్రకృతి మిత్ర తెలంగాణ ఆధ్వర్యంలో మంచిర్యాల నగరంలోని సాయికుంట ఇంటిగ్రేటెడ్ బీసీ బాలుర హాస్టల్ ఆవరణలో సోమవారం వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రకృతి మిత్ర వ్యవస్థాపకులు గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో మొక్కలు నాటించి, వాటి సంరక్షణ బాధ్యతలను వారికి దత్తతగా అప్పగించారు. ఈ సందర్భంగా గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెంచడం ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రకృతి పట్ల బాధ్యత, చెట్లపై ప్రేమ, పర్యావరణ పరిరక్షణ భావన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని దాని ఎదుగుదలకు బాధ్యత వహించాలని సూచించారు. హాస్టల్ ఆవరణలోని ఖాళీ ప్రదేశంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం వాటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. నాటిన మొక్కలను క్రమం తప్పకుండా సంరక్షిస్తూ, వాటి ఎదుగుదలకు కృషి చేసే విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతులు అందజేస్తామని గుండేటి యోగేశ్వర్ ప్రకటించారు. మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద, పాఠశాలలు, హాస్టళ్లలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా చైతన్యం కల్పించాల్సిన అవసరం



ఉందన్నారు. ప్రకృతిని రక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ సుధమల హరికృష్ణ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొత్తూరి ముకుందం, జిల్లా ఫారెస్ట్ ఏఓ పొన్న మల్లయ్య, బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి గుండు వెంకటేష్, ఎంపీడీవో శ్రీపతి బాబు, ఎంపీఓ పోలంపల్లి వెంకటేష్, హాస్టల్ అధికారులు నైతం లక్ష్మణ్, ప్రకృతి మిత్ర సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చెట్ల ప్రాధాన్యత, మొక్కల సంరక్షణ, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంచిర్యాలలో ఘనంగా సంపూర్ణ శతావధానం పూర్తి

**వంద మంది పృచ్ఛకుల ప్రశ్నలకు అవధాని డాక్టర్ మారేపల్లి వేంకట రమణ పట్వర్ధన్ చాకచక్యమైన సమాధానాలు**



**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలుగు సాహిత్య పరిరక్షణ, భాషాభివృద్ధికి అవధాన ప్రక్రియలు ఎంతో దోహదపడతాయని, అవధానం ద్వారా పాండిత్య ప్రతిభ, ఏకాగ్రత, సమయస్ఫూర్తి, ధారణ శక్తి వెలుగులోకి వస్తాయని పలువురు సాహితీవేత్తలు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా సాహితి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ లక్ష్మీనారాయణ మందిరంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సంపూర్ణ శతావధానం సోమవారం ఘనంగా ముగిసింది. గత శని, ఆదివారాలు, సోమవారాల్లో నిర్వహించిన ఈ మహా సాహిత్య కార్యక్రమానికి హైదరాబాద్, వరంగల్, నిర్మల్, కరీంనగర్, ఆసిఫాబాద్, చెన్నూర్, లక్సెట్టిపేట, బెల్లంపల్లి తదితర ప్రాంతాల నుంచి శతాధిక పృచ్ఛకులు, కవులు, కళాకారులు, సాహిత్యాభిమానులు, పండితులు, గాయకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా తిలకించారు. శతావధాన షడానన, శతావధాన పూర్ణచంద్ర, శతావధాన భట్ట వర్ధన, శతావధాన ద్యుమణి బిరుదులతో ప్రసిద్ధి చెందిన చెన్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, శతావధాని డాక్టర్ మారేపల్లి వేంకట రమణ పట్వర్ధన్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవధానాన్ని నిర్వహించారు. తన సాహితీ ప్రస్థానంలో ఇప్పటివరకు 136 అష్టావధానాలు, ఐదు శతావధానాలు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

**100 మంది పృచ్ఛకులు.. 100 సవాళ్లు........**

ఈ సంపూర్ణ శతావధానంలో 25 సమస్య పూరణలు, 25 దత్తపదులు, 25 వర్ణనలు, 25 ఆశువులు నిర్వహించారు. మొత్తం 100 మంది పృచ్ఛకులు మూడు రోజుల పాటు ప్రాచీన, ఆధునిక, ప్రకృతి, వివిధ సామాజిక సన్నివేశాలకు సంబంధించిన క్లిష్టమైన ప్రశ్నలు, సమస్యలు, సవాళ్లను సంధించగా, అవధాని డాక్టర్ మారేపల్లి వేంకట రమణ పట్వర్ధన్ వాటిని ఎంతో చాకచక్యంగా, సమయస్ఫూర్తితో పూరించారు. అవధానం అంటే అప్పటికప్పుడు చెప్పడం, అప్పచెప్పిన అంశాలను ధారణ చేయడం అని, మూడు రోజుల పాటు పృచ్ఛకులు అడిగిన వివిధ అంశాలకు అక్కడికక్కడే సమాధానాలు చెబుతూ, చివరి రోజున అన్ని అంశాలను క్రమం తప్పకుండా ధారణ చేయడం అవధాని ప్రతిభకు నిదర్శనమని సాహితీవేత్తలు పేర్కొన్నారు. అవధాని ధారణను చూసి సభికులు హర్షధ్వానాలు, కేరింతలతో అభినందించారు.

**సాహిత్య సేవలో అవధాని విశిష్ట పాత్ర......**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నో సాహిత్య సంస్థలను ఏర్పాటు చేసి, కవులు, రచయితలకు మంచి వేదికలను కల్పించడంలో డాక్టర్ మారేపల్లి వేంకట రమణ పట్వర్ధన్ విశేష కృషి చేశారని పలువురు కొనియాడారు. తెలుగు భాషపై అవగాహన పెంపొందించేందుకు, అవధాన ప్రక్రియను విద్యార్థులకు చేరువ చేసేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అవధాని గారి శిక్షణ, మార్గదర్శకత్వంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు సైతం కార్యక్రమంలో పాల్గొని తెలుగు భాష, సాహిత్యంపై విషయ అవగాహన పొందడం ఎంతో ప్రయోజనకరంగా ఉందని పేర్కొన్నారు. సమాజానికి అవధాని అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. అవధానం కేవలం భాషా క్రీడ మాత్రమే కాకుండా ఏకాగ్రత, ధారణ, సమయస్ఫూర్తి, సృజనాత్మకతను పెంపొందించే గొప్ప భాషా ప్రక్రియ అని, జీవితంలో ఎదురయ్యే ఎన్నో సమస్యలు, సవాళ్లు, అస్తవ్యస్త పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని, సమయస్ఫూర్తితో అధిగమించి ముందుకు సాగాలనే సందేశాన్ని కూడా అవధానం అందిస్తుందని పలువురు తెలిపారు .

**మూడు రోజులు ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు**

కొరిడె విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చేపూరి శ్రీరామ్ సంచాలకులుగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా పెండ్యాల కిషన్ శర్మ పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి విచ్చేసిన హైకోర్టు అడ్వకేట్, సంస్కృత బోధకులు, సాహితీవేత్త నారుమంచి అనంతకృష్ణ, అవగాహన విద్యా వికాస పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు మరుమాముల దత్తాత్రేయ శర్మ సభకు హాజరై కార్యక్రమానికి శోభను చేకూర్చారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు, పలువురు ప్రముఖులు కార్యక్రమానికి ఆర్థికంగా, హార్దికంగా సహాయ సహకారాలు అందించారు. సాహితి సంరక్షణ సమితి ఉపాధ్యక్షులు సుబ్బాయమ్మ, అధ్యక్షులు దండనాయకుల వామన్ రావు, ప్రధాన కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్, మహిళా కార్యదర్శి అడ్డగూరి శ్రీలక్ష్మి, నోముల చంద్రశేఖర్, బ్రహ్మయ్యాచార్య తదితరులు పాల్గొని సంపూర్ణ శతావధాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి..
## పాదయాత్రకు శ్రీకారం!

**కేసీఆర్ కోసం కదిలిన అభిమానం.. వాంకిడి నుంచి ఎర్రవల్లికి పాదయాత్ర**

**'కేసీఆర్ రావాలి.. తెలంగాణ బాగుపడాలి'.. అభిమానుల సంకల్ప యాత్ర**




**ఆసిఫాబాద్, ఆగస్టు 10 ప్రజాజ్యోతి** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) మళ్లీ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఆసిఫాబాద్ నియోజకవర్గం వాంకిడి మండలానికి చెందిన ఇద్దరు కేసీఆర్ అభిమానులు పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. వాంకిడికి చెందిన జాడి తిరుపతి, దుర్గం శంకర్ వాంకిడి నుంచి సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వరకు కాలినడకన పయనమయ్యారు. పాదయాత్రను ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ అందించిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు మరచిపోలేరని అన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతారనే ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామ రక్షగా నిలుస్తారని పేర్కొన్నారు. కేసీఆర్ అభిమానులు చేపట్టిన ఈ పాదయాత్రకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంఘీభావం తెలిపారు. వాంకిడి నుంచి ఎర్రవల్లి వరకు సాగనున్న ఈ పాదయాత్ర ద్వారా కేసీఆర్‌పై తమకున్న అభిమానాన్ని, ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్షను చాటుకుంటున్నామని పాదయాత్రికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సింగిల్ విండో చైర్మన్ అలీ భాయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ అహ్మద్, కౌన్సిలర్ సలాం, వాంకిడి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డా. అజయ్, వాంకిడి సర్పంచ్ సతీష్, మాజీ సర్పంచ్ తుకారాం, రాజంపేట సర్పంచ్ బుర్స పోచయ్య, ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, యూత్ అధ్యక్షులు రాకేష్, అషుతోష్, శైలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు సాధించిన సామాజిక విప్లవకారుడు

**మున్నూరు కాపుల ఆణిముత్యం పుంజాల శివశంకర్**

**మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ**



**మంచిర్యాల, ఆగస్టు 10 (ప్రజాజ్యోతి):** మున్నూరు కాపుల ఆణిముత్యం, బీసీలకు రిజర్వేషన్లు సాధించి పెట్టిన సామాజిక విప్లవకారుడు, ఈ తరానికి ఆదర్శప్రాయుడు, గొప్ప మేధావి, మార్గదర్శి స్వర్గీయ పుంజాల శివశంకర్ అని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ కొనియాడారు. కేంద్ర మంత్రిగా, గవర్నర్‌గా, న్యాయవాదిగా పుంజాల శివశంకర్ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో పుంజాల శివశంకర్ 97వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ, బీసీలు, ఇతర వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పుంజాల శివశంకర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా ఆయన నిరంతరం పోరాడారని, బీసీలకు రిజర్వేషన్ల సాధనలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. పుంజాల శివశంకర్ సేవలను బీసీలు, ఇతర వెనుకబడిన వర్గాల ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేరని అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబిలపు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గాదె సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్, ట్రస్ట్ చైర్మన్ నల్ల శంకర్, గౌరవ ట్రస్ట్ చైర్మన్ బొలిశెట్టి రాజన్న, జిల్లా గౌరవ అధ్యక్షుడు గొంగళ్ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు పూదరి తిరుపతి, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ తూముల నరేష్, నియోజకవర్గ అధ్యక్షుడు పల్లె భూమేష్, టౌన్ అధ్యక్షుడు బొలిశెట్టి కిషన్ పాల్గొన్నారు. అలాగే జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, పూర్ణచందర్, వేణుచందర్, బోయిని హరికృష్ణ, పూరేళ్ల పోచమల్లు, ఎడ్ల శంకర్, ఇనుముల దామోదర్, బండారి తిరుపతి, అగ్గి సత్యన్న, శ్రీపతి బాపు, ఇప్ప రమేష్, పుప్పాల శ్రీనివాస్, రాజు పటేల్, పానుగంటి శ్రీనివాస్, తూముల ప్రభాకర్, బొల్లం భీమయ్య, పసర్థి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల యువతకు సువర్ణావకాశం, సద్వినియోగం చేసుకోవాలి

**కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 60 రోజుల ఉచిత శిక్షణ**

**పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, ఫారెస్ట్ ఉద్యోగాలకు ప్రత్యేక కోచింగ్ ఉచిత భోజనం, స్టడీ మెటీరియల్**

**ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి ఫిజికల్ టెస్ట్ శిక్షణమంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు**





**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో అండగా నిలిచేందుకు కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 60 రోజుల పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో, కొక్కిరాల రఘుపతిరావు చారిటబు ల్ ట్రస్ట్ ద్వారా ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. శిక్షణ తీసుకోవడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు అందుబాటులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి, లింక్‌ను ఓపెన్ చేయడం ద్వారా తమ పేర్లను నమోదు చేసుకుని కోచింగ్‌లో చేరవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు అవసరమైన నాణ్యమైన శిక్షణను ఎలాంటి ఆర్థిక భారం లేకుండా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో శిక్షణ అన్నారు .పోటీ పరీక్షల శిక్షణలో ఎంతో అనుభవం కలిగిన విన్నర్స్ ఐకాన్ స్టడీ సర్కిల్, కెరీర్ మిత్ర నాగరాజు సార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ బృందం ద్వారా అభ్యర్థులకు శిక్షణ అందించనున్నారు. పోటీ పరీక్షల విధానం, ప్రశ్నల సరళి, పరీక్షల్లో విజయానికి అవసరమైన ప్రణాళిక, సమయపాలన తదితర అంశాలపై అభ్యర్థులకు అవగాహన కల్పిస్తూ నాణ్యమైన శిక్షణ ఇవ్వనున్నారు. పలు ముఖ్యమైన సబ్జెక్టులపై ప్రత్యేక శిక్షణ 60 రోజుల ఉచిత శిక్షణలో భాగంగా అర్థమెటిక్, రీజనింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ, పాలిటీ, ఇండియన్ హిస్టరీ, జాగ్రఫీ, ఇంగ్లీష్, ఎకానమీ, కరెంట్ అఫైర్స్, తెలంగాణకు సంబంధించిన ముఖ్యమైన అంశాలతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన ఇతర సబ్జెక్టులపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అభ్యర్థులు పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరిచేలా ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా బోధించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత మధ్యాహ్న భోజనం, స్టడీ మెటీరి యల్ ఇస్తారని, 60 రోజుల పాటు శిక్షణ పొందే విద్యార్థులందరికీ ప్రతిరోజూ ఉచితంగా మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించను న్నారు. శిక్షణ సమయంలో అభ్యర్థులకు అవసరమైన సహాయక సామగ్రితో పాటు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను కూడా ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ యువతకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి ఫిజికల్ టెస్ట్ శిక్షణ కూడా ఉంటుందని తెలిపారు .పోలీస్, ఫారెస్ట్ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో రాత పరీక్షతో పాటు శారీరక దారుఢ్య పరీక్ష కూడా కీలకంగా ఉండటంతో, ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిజికల్ టెస్ట్‌కు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రాత పరీక్షలో అర్హత సాధించిన తర్వాత ఫిజికల్ టెస్ట్‌లో కూడా విజయవంతం కావడానికి అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించనున్నట్లు వివరించారు .మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై, ఫారెస్ట్ శాఖ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యేందుకు శిక్షణ, భోజనం, స్టడీ మెటీరియల్‌తో పాటు ప్రిలిమ్స్ అనంతరం ఫిజికల్ టెస్ట్ శిక్షణను కూడా ఉచితంగా అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ తమ లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కోరారు.

## మాలో ప్రాణం ఉన్నంత వరకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారితోనే ఉంటాము

**తప్పుడు ప్రచారాలను ఖండించిన కాంగ్రెస్ కార్పొరేటర్లు**

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును వీడే ప్రసక్తే లేదని స్పష్టం**



**మంచిర్యాల, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును తాము విడిచి వెళ్తామని, తమలో అసంతృప్తి ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాలను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును విడిచి వెళ్లే ప్రసక్తే లేదని, ప్రాణం ఉన్నంత వరకు ఆయనతోనే కలిసి ఉంటామని స్పష్టం చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల నరేష్, కార్పొరేటర్లు బండారి సుధాకర్, తాళ్ల సంపత్ రెడ్డి మాట్లాడుతూ.. తాము ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును విడిచి వెళ్తామని, తమలో అసంతృప్తి ఉందని కొందరు చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం తగదని హితవు పలికారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో తామంతా ఐక్యంగా ఉన్నామని, మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయనతో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యేను విడిచి వెళ్లే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. "మాలో ప్రాణం ఉన్నంత వరకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు గారితోనే ఉంటాం. ఆయనను విడిచి వెళ్లే ప్రసక్తే లేదు" అని కార్పొరేటర్లు స్పష్టం చేశారు. ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు వాటిని నమ్మరని అన్నారు. తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యేతో కలిసి నిరంతరం పనిచేస్తామని మేయర్, డిప్యూటీ మేయర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్లు స్పష్టం చేశారు.

## ప్రకృతి వైపరీత్యాలను రాజకీయాలకు వాడుకోవద్దు.

--ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షుడు త్రిమూర్తి



**లక్షెట్టిపేట, ఆగస్టు 10:**ప్రకృతి వైపరీత్యాలను రాజకీయాలకు వాడుకోవద్దని ఆర్జీపీఆర్ఎస్ అధ్యక్షుడు త్రిమూర్తి అన్నారు. సోమవారం ఐబీ విశ్రాంత భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి పక్షాల పాదయాత్ర, ధర్నాలతోనే సాగునీటిని విడుదల చేశారనే అసత్య ప్రచారాన్ని మానుకోవాలని లేదంటే వారికి తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను రాజకీయంగా మార్చుకోవడం బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులకే చెల్లిందన్నారు. ప్రతి పక్ష పార్టీల నాయకులకు బుద్ధి లేదని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలకు కడెం ప్రాజెక్ట్ నిండటంతో, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు రాష్ట్ర స్థాయిలో అధికారులతో మాట్లాడి సాగునీటి విడుదలకు కృషి చేశారన్నారు. రైతుల పంటలకు చివరి వరకు నీరు సరిపోయేలా ప్రణాళిక ప్రకారం విడుదల చేయడానికే కేవలం వారం రోజులు సంబంధిత అధికారులు వేచి చూడాల్సి వచ్చిందన్నారు. కడెం ప్రాజెక్ట్ లోని నీటిని తక్షణమే పూర్తి స్థాయిలో విడుదల చేస్తే, పంట చివరి దశలో ఇబ్బందులు రావద్దనే ఆలోచించామన్నారు. ప్రతిపక్ష నాయకులు తమ పాదయాత్ర, ధర్నా లకు భయపడి నీటిని విడుదల చేశారనడం అబద్ధమని వివరించారు. అంతకుముందు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం మాట్లాడుతూ వారం నుంచి బీజేపీ, బీఆర్ఎస్ లు ఆవాకులు, చేవాకులు మాట్లాడుతున్నారని, నోటిని అదుపులో పెట్టుకోవాలన్నారు. అసత్య ప్రచారంతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను ఇబ్బంది పెడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్,పార్టీ పట్టణ అధ్యక్షులు షాహిద్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 12వ వేతన ఒప్పందం కోసం శ్రీరాంపూర్‌లో కార్మిక గర్జన

### ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ ల ఆధ్వర్యంలో ఉధృత ఆందోళన

### జీఎం కార్యాలయం ఎదుట ధర్నా,ముట్టడి విజయవంతం



**మంచిర్యాల, 10, ఆగస్టు (ప్రజాజ్యోతి):**సింగరేణి బొగ్గు గని కార్మికుల వేతనాల పెంపు కోసం 12వ వేతన ఒప్పంద కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ ల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ధర్నా, ముట్టడి కార్యక్రమం విజయవంతమైంది. పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చి నినాదాలతో జీఎం కార్యాలయాన్ని ముట్టడించి తమ నిరసనను బలంగా చాటిచెప్పారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు పేరం రమేష్, సీఐటీయూ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి రామగిరి రామస్వామి, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య లు మాట్లాడుతూ, 2026 జూలై 1 నుంచి 12వ వేతన కాల పరిమితి ప్రారంభమైనప్పటికీ ఇప్పటివరకు వేతన ఒప్పంద కమిటీ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే బొగ్గు పరిశ్రమను తమ శ్రమతో నడిపిస్తున్న కార్మికుల వేతనాల విషయంలో కాలయాపన చేయడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాలు, అలవెన్సులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఇకపై జాప్యం చేయకుండా తక్షణమే చర్చల ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమతో సంస్థలకు లాభాలు వస్తున్నప్పుడు అదే కార్మికుల వేతనాల పెంపు విషయంలో మాత్రం జాప్యం చేయడం సమర్థనీయం కాదన్నారు. కార్మికుల సహనాన్ని పరీక్షిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏ ఒక్క సంఘానికీ 51 శాతం ఓట్లు రాని పరిస్థితిని సాకుగా చూపి వేతనాల పెంపు ప్రక్రియను నిరవధికంగా వాయిదా వేయడం కార్మికుల హక్కులను హరించడమేనని నాయకులు అన్నారు. కార్మిక సంఘాలను పక్కనపెట్టి వేతనాలు, హక్కులు, సంక్షేమ ప్రయోజనాలకు సంబంధించి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. బొగ్గు పరిశ్రమలో కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమ ప్రయోజనాలకు భంగం కలిగించే విధానాలను ఐక్యంగా అడ్డుకుంటామని తెలిపారు. కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధమైన నిర్ణయాలను అమలు చేయాలని ప్రయత్నిస్తే ఉద్యమం కార్యాలయాల ఎదుట ధర్నాలకే పరిమితం కాదని, అవసరమైన స్థాయిలో పోరాటాన్ని విస్తరిస్తామని స్పష్టం చేశారు. శ్రీరాంపూర్‌లో జరిగిన ధర్నా--ముట్టడి కార్యక్రమం కార్మిక ఐక్యతకు నిదర్శనమని ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, హెచ్ఎంఎస్ నాయకులు పేర్కొన్నారు. వేతనాల పెంపు కోసం అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాడితే కార్మిక వ్యతిరేక నిర్ణయాలను తిప్పికొట్టగలమన్నారు. 12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి చర్చల ప్రక్రియ ప్రారంభించే వరకు పోరాటం ఆగదని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె. బాజీ సైదా, ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్‌రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, బద్రి బుచ్చయ్య, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్‌రెడ్డి, జీవన్ జోయల్, లేగల శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, అశోక్, సీఐటీయూ నాయకులు వెంగళ శ్రీనివాస్, తోడే సుధాకర్, పేరుక సదానందం, సిరికొండ శ్రీనివాస్, నరెడ్ల వెంకట్‌రెడ్డి, ఆషాడపు రమేష్, విజయ్, ఇత్తినేని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే హెచ్ఎంఎస్ నాయకులు వీసా కొమురయ్య, దుర్గం లక్ష్మణ్, నామాల శ్రీనివాస్, గుండ్ల లక్ష్మణ్ తదితరులతో పాటు ఆయా కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 12వ వేతన కమిటీ ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించే వరకు పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే సింగరేణి వ్యాప్తంగా మరిన్ని ఐక్య ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం వద్దు.. అండర్‌పాస్ నిర్మించాలి

### బస్‌షెల్టర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని రాస్తారోకో



**వాంకిడి, ఆగస్టు 10** ప్రజాజ్యోతి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం బంబారా గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ రహదారి నిర్మాణంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తక్షణమే అండర్‌పాస్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, బంబారా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేలా రహదారి నిర్మాణం చేపట్టడం సరికాదన్నారు. విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, రైతులు, కూలీలు ప్రతిరోజూ ప్రమాదకర పరిస్థితుల్లో రహదారి దాటాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బంబారా గ్రామానికి వెంటనే అండర్‌పాస్ బ్రిడ్జి, బస్‌షెల్టర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోయిరె ప్రకాష్ మాట్లాడుతూ.. ఇప్పటికైనా అధికారులు స్పందించి అండర్‌పాస్ నిర్మాణానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ఎన్‌హెచ్ఏఐ కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ బండారి కృష్ణాజీ మాట్లాడుతూ ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం, ఎన్‌హెచ్ఏఐ అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కొదురుపాక మహేష్, కిషోర్, జాడి ఖర్రు, నాంచార్ల సత్యనారాయణ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రామరావ్ పటేల్ ను కలిసిన హంగీర్గా గ్రామస్తులు



బాసర ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) తానూర్ మండలంలోని హంగిర్గా గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి ప్రభుత్వం 32 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే రామరావ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామం పై ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చారని అన్నారు. అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే కు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 1990 బ్యాచ్ హెడ్ కానిస్టేబుళ్లకు ఏ ఎస్ ఐ లుగా పదోన్నతి

**పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 10 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న 1990 బ్యాచ్‌కు చెందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ఏ ఎస్ ఐ)లుగా పదోన్నతి లభించింది.పదోన్నతి పొందిన వారిలో హెచ్ సి 1285 ఎస్.ఎస్. చంద్రప్రకాష్ మామడ పోలీస్ స్టేషన్, హెచ్ సి 547 ఎస్. చంద్రశేఖర్ నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్, హెచ్ సి 448 ఏ. సాయన్న సోన్ పోలీస్ స్టేషన్ ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలను ఎస్పీ అభినందించారు. పదోన్నతి అనేది సిబ్బంది కృషి, అంకితభావానికి గుర్తింపుగా భావించాలని, నూతన హోదాలో మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్‌లు పాల్గొని పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించారు.

# సర్పంచుల హక్కుల కోసం ఐక్య పోరాటం

### గౌరవ వేతనం రూ.30 వేలకు పెంచాలి....ఉప సర్పంచుల చెక్‌పవర్ రద్దు చేయాలి

### గ్రామ పంచాయతీలకు నిధులు నేరుగా జమ చేయాలని జిల్లా స్థాయి సమావేశంలో తీర్మానాలు



**ఆసిఫాబాద్, ఆగస్టు 10 ప్రజా జ్యోతి** సర్పంచుల న్యాయపరమైన హక్కులు, డిమాండ్ల సాధన కోసం జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సంతోష్ డోంగ్రె అధ్యక్షతన జరిగిన సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. తెలంగాణలో మాత్రమే అమల్లో ఉన్న ఉప సర్పంచుల చెక్‌పవర్‌ను వెంటనే రద్దు చేసి పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధికి 24/7 సేవలందిస్తున్న సర్పంచుల గౌరవ వేతనాన్ని ప్రస్తుత రూ.6,500 నుంచి రూ.30 వేలకు పెంచాలని తీర్మానించారు. గ్రామ పంచాయతీల సాధారణ, సొంత ఆదాయ నిధులను ఎలాంటి ఆంక్షలు లేకుండా నేరుగా పంచాయతీ ఖాతాల్లో జమ చేసి వినియోగించుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జనాభా ప్రాతిపదికన ప్రతి 500 మందికి ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులను కేటాయించాలని, కేంద్ర నిధులకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాత బిల్లుల చెల్లింపుల్లో ప్రస్తుత సర్పంచుల అనుమతి లేకుండా ఎలాంటి చెల్లింపులు చేయరాదని తీర్మానించారు. విధుల్లో ఉన్న సర్పంచులపై దురుసుగా ప్రవర్తించినా, దాడులకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలోని సర్పంచులంతా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధి బుర్ర పోచయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కుమ్ర వందన, పంద్రం సురేష్, వివిధ మండలాల అధ్యక్షులు నక్క శంకర్, సూరజ్ దాస్, అజ్మీరా చత్రునాయక్, చునార్కార్ సతీష్, తుంరం గోపాల్, జాదవ్ రాజశేఖర్, సాంగ్వి సర్పంచ్ కర్వేత విమలాబాయి తదితరులు పాల్గొన్నారు.

# మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించిన నిర్మల్ జిల్లా ఎస్పీ

### దీర్ఘకాలిక పెండింగ్ కేసుల పరిష్కారం సిసిటిఎన్ఎస్ నవీకరణపై అధికారులకు ఆదేశాలు

### రౌడీషీటర్లపై నిఘా పెంచి నేరాలను అరికట్టాలి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

### వృద్ధులు, మహిళలు, పిల్లల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 10 ,( ప్రజాజ్యోతి ).** మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో భాగంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఈరోజు నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతు జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజా సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. వృద్ధులు, మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, వారికి సంబంధించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై సంబంధిత ఎస్‌డీపీఓలు మెమోలు జారీ చేసి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. అన్ని ఎస్‌హెచ్‌ఓలు కేసుల పురోగతిని క్రమం తప్పకుండా నవీకరిస్తూ, పాత కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా సిసిటిఎన్ఎస్ డేటాను తప్పనిసరిగా నవీకరించాలని, మాన్యువల్ రికార్డులు, సిసిటిఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని సూచించారు. జిల్లాలో నేరాల సంఖ్యను తగ్గించేందుకు రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

**దొంగతనాలపై ప్రత్యేక దృష్టి -- కేసుల దర్యాప్తు వేగవంతం**

జిల్లాలో ఇటీవల చోటుచేసుకుంటున్న ఇళ్ల దొంగతనాలు, వాహన దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. దొంగతనాల కేసుల్లో వెంటనే స్పందించి క్లూస్ టీమ్ సహాయంతో సాంకేతిక ఆధారాలు సేకరించి దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచాలని తెలిపారు. అలాగే సీసీ కెమెరాల వినియోగాన్ని పెంచి, దొంగతనాల నియంత్రణకు ప్రజల సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన పెంచుకుని జాగ్రత్తగా ఉండాలని, మోసాలకు గురైన వెంటనే గోల్డెన్ హవర్ లోపు 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా ఎన్ సి ఆర్ పి పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఫేక్ నెంబర్ ప్లేట్లు, నెంబర్ ప్లేట్ మార్పులపై ప్రత్యేక దృష్టి సారించి, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశం అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పోలీసు ప్రధాన కార్యాలయంలోని పోలీసు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాల కండిషన్, మెయింటెనెన్స్, రికార్డులు మరియు అత్యవసర విధుల్లో వినియోగానికి సిద్ధంగా ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. పోలీసు వాహనాలను ఎల్లప్పుడూ మంచి స్థితిలో ఉంచి, అత్యవసర సమయాల్లో సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పాటు భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, రవీందర్ నాయక్, సమ్మయ్య, సాయి కుమార్, దీపక్, ఆర్ ఐ అడ్మిన్ రామ్ నిరంజన్, శేఖర్, అన్ని పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న బాహుసటి ఆశయాలను కొనసాగించాలి



**కుంటాల ఆగస్టు 10 (ప్రజాజ్యోతి)** కుంటాల మండల కేంద్రమైన లింబా (కే)గ్రామంలో అన్న బహుసాటి జయంతి వేడుకలను స్థానిక నాయకులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతగానో శ్రమించారని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుంటాల మండలం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఆనంద్ రావు పటేల్, మాజీ ఆత్మ చైర్మెన్ సవ్వి అశోక్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గీత మహేందర్,మాజీ సర్పంచ్, దత్తురం, గ్రామస్తులు విడిసి నాయకులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాచాపూర్ సర్పంచ్‌ను పరామర్శించిన కుచాడి శ్రీహరిరావు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** ఇటీవల అనారోగ్యంతో శస్త్రచికిత్స చేయించుకున్న రాచాపూర్ సర్పంచ్ బూసి మహేష్ ను నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కుచాడి శ్రీహరిరావు సోమవారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా మహేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీంరెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంద్రు నరేష్ రెడ్డి వడ్యాల్,ఉపసర్పంచ్ రవీందర్, అబ్బిడి ప్రతాపరెడ్డి, లింగారెడ్డి, నాగేష్, రజనీకాంత్, మండల మైనార్టీ అధ్యక్షులు అజ్గర్, కప్పకంటి మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కుందన్ సింగ్‌ను పరామర్శించిన కుచాడి శ్రీహరిరావు



**లక్ష్మణ చాంద, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** వడ్యాల్ గ్రామానికి చెందిన ఆత్మ కమిటీ డైరెక్టర్ ఠాకూర్ కిరణ్ కుమార్ కుమారుడు ఠాకూర్ కుందన్ సింగ్ బోన్ పెయిన్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కుచాడి శ్రీహరిరావు సోమవారం రోజున ఆయన కుమారుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్‌రెడ్డి, లక్ష్మణ చందా మండల పార్టీ అధ్యక్షుడు కొంద్రు నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సాగాలి.. పార్టీని బలోపేతం చేయాలి

**కాంగ్రెస్ నూతన కమిటీకి ముందే దీపక్ సన్మానం.**

**శుభాకాంక్షలు**

**ఆసిఫాబాద్, ఆగస్టు 10 ప్రజాజ్యోతి** కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, ఉపసర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముండే దీపక్ సూచించారు. ఇటీవల నూతనంగా నియమితులైన వాంకిడి మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులను ఆయన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ముండే దీపక్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. గ్రామస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో



కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సెండే హనుమంతు, టౌన్ అధ్యక్షుడు కాంలేష్ (బంటి), ఉపాధ్యక్షులు సెల్వత్కర్ పేంటు, సామెల రమేష్, కోడప మారుతి, జనరల్ సెక్రటరీ కొట్రేంగే మెంగజీ, ఉప్రే ధర్ము, సీనియర్ నాయకులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ దాదాజీ, గుండయ్య, బొట్టుపెల్లి జైరాం, జాడి సోమా, దోదిగూడ ఉపసర్పంచ్ దుర్గం భీంరావుతో పాటు సి విగ్నేష్ నూతన మండల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భైంసాలో ఆగస్టు 13న ఘనంగా తిరంగా ర్యాలీ

**పార్టీలకు అతీతంగా నిర్వహణ..**

**జాతీయ జెండాలతో కదలిరావాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ పిలుపు**

**బాసర ఆగస్టు 10 (ప్రజా జ్యోతి)** దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటిచెప్పేలా భైంసా పట్టణంలో పార్టీలకు అతీతంగా భారీ తిరంగా ర్యాలీ నిర్వహించనున్నారు. ఆగస్టు 13, 2026న ఉదయం 9.30 గంటలకు ర్యాలీ ప్రారంభం కానుంది. భైంసాలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగనుంది.ఈ తిరంగా ర్యాలీలో భైంసా పట్టణంలోని వివిధ కుల సంఘాలు, వ్యాపారస్తులు, డాక్టర్స్ అసోసియేషన్, అడ్వకేట్లు, పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు, విద్యార్థులతో పాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, హిందూ వాహిని తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరి



చేతిలో జాతీయ జెండా ఉండాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ కోరారు. ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ ఐక్యతను చాటేలా భైంసా పట్టణం మొత్తం తిరంగామయం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# పిఎసిఎస్ నామినేటెడ్ పోస్టులు కోర్టు ఉత్తర్వులతో ఆగిపోవడంతో ఆశావాహుల్లో నిరాశ

**ఖానాపూర్ ఆగస్టు 10( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పిఎసిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్ ఎన్నికలు నామినేటెడ్ ద్వారా భర్తీ చేస్తామని ప్రకటించడం తిరిగి కొత్త పాలకవర్గాల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది అయితే హైకోర్టు తీర్పుతో నామినేటెడ్ కాకుండా ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని లేదా పాత పాలకవర్గాలని కొనసాగించాల ని ఇటీవల హైకోర్టు జిల్లా రిజిస్ట్రర్లకు ఆదేశాలు జీవో నెంబర్ ప్రకారం జారీ చేసిందని తెలిసింది దీంతో నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గం లో గల పలు పిఎసిఎస్ చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గాల పోస్టులకు దరఖాస్తులు తీసుకున్న దరిమిలా ఆశావాహులు ఈ కోర్టు ఉత్తర్వులతో నిరాశ లో మునిగిపోయారు ఇప్పటికే పీఏ సి ఎస్ గడువు తీరిపోయిన ప్రత్యక్ష ఎన్నికలు జరపక పోగా ప్రభుత్వం నామినేట్ చేస్తామనడంతో పార్టీలో పనిచేసిన వివిధ శ్రేణులు పదవులను ఆశిస్తూ దరఖాస్తులు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో పాటు జిల్లా పార్టీ లకు దరఖాస్తు లు పెట్టుకున్నారు అయితే పాత పాలక వర్గాల్లో ప్రత్యక్ష ఎన్నికలు కాకుండా పరీక్ష నామినేట్ పోస్టులను సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించినట్టు




తెలిసింది దీంతో కోర్టు జోక్యం చేసుకొని ప్రత్యక్ష ఎన్నికల నిర్వహించాలని లేదా పాత పాలకవర్గాలని కొనసాగించాలని కోర్టు ఆదేశంతో ఏం జరగనుందోనని ఆశావాహుల ఆరాటంతో పాటు పాత పాలకవర్గాలకే ప్రత్యక్ష ఎన్నికల వరకు పదవులు కొనసాగాలంటూ ఇచ్చిన తీర్పు తో ఆనందంలో ఉన్న పాలకవర్గాలు మునుమందు ఏం జరగనుందో అని ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోనుందో నని సందిగ్ధంలో సతమతా మవు తూఉన్నారు రానున్న రోజుల్లో ఏం జరగనుందో వేచి చూడాల్సిందే

# ధళితులకు ఇందిరాగాంధీ ఒక ధైర్యం

**ధళితులుఏకమైతే కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ సర్కారే**
**కాంగ్రెస్ పార్టీలోనే దళితు లకు సముచిత న్యాయం**
**బిజెపి బీఆర్ఎస్ దళిత వ్యతిరేక పార్టీలు**
**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి స త్యనారాయణ**
**కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం విస్తృతస్థాయి సమావేశం**









**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 10, (ప్రజా జ్యోతి)** దేశంలోని ధళితులకు ఇందిరా గాంధీ ఒక ధైర్యం వంటిదని, దళితులు ఏకమైతే కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ సర్కారేనని, కాంగ్రెస్ పార్టీ లోనే దళితులకు సముచిత న్యాయం లభిస్తుందని, బిజె పి బీఆర్ఎస్ దళిత వ్యతి రేక పార్టీలు అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సి విభాగం చైర్మన్, మాన కొండూరు ఎ మ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ అన్నారు. దళితు లు బహుజనుల సంక్షేమం సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృ షి చేస్తుందన్నారు. అదిలా బాద్ జిల్లా కేంద్రంలోని టీ ఎన్ జివో ఫంక్షన్ హాల్లో సో మవారం జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో వి స్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వచ్చిన కవ్వంపల్లి సత్యనా రాయణ, జాతీయ కాంగ్రెస్ ఎస్సి విభాగం నేషనల్ కో ఆ ర్డినేటర్ సిద్దార్థ హితాంబ్రె, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, డిసిసి అధ్య క్షుడు నరేష్ జాదవ్ లు ము ఖ్య అథితులుగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్, ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ మా ట్లాడుతూ త్యాగదనుల పా ర్టీ అని, దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణాలర్పిం చిందని అన్నారు. నాడు ఇంది రా గాంధీ దేశ ప్రధాని గాద ళితులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, దళితులకు పెద్దపీట వేసిందని, దేశానికి రాష్ట్రపతిని, లోక్ సభలో స్పీకర్ ను, పార్టీకి అధ్యక్షులను నియమించిం దని ఆయన పేర్కొన్నారు. దేశంలో బిజెపి ఓ దళితున్ని జాతీయ అధ్యక్షుడికి చేసి చివరికి కేవలం 20వేల త హెల్కా కుంభకోణంలో ఇరి కించి ఆ నేత మృతికి కార ణమైందని పేర్కొన్నారు. తె లంగాణ రాష్ట్రంలో దళితు డిని ముఖ్యమంత్రి చేస్తానని ధళితుల ఓట్లతో అధికారం లోకి వచ్చి కేసి ఆర్ ముఖ్య మంత్రి స్థానంలో కూర్చొని ఉప ముఖ్యమంత్రిగా ఓ ద ళితుడిని చేసి చివరికి వెల్ల గొట్టిందని ఆరోపించారు. ఈ రెండు పార్టీలు కూడా దళిత వ్యతిరేక పార్టీలు అని ఆ పా ర్టీను ఏ మాత్రంనమ్మవద్దని పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నాయ కత్వంలో దేశవ్యాప్తంగా వే గంగా ముందుకు సాగు తోం దని, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం దళిత విభా గం పై ప్రత్యేక దృష్టి సారిస్తూ జాతీయ స్థాయి నుంచి గ్రా మస్థాయి వరకు ఎస్సీ విభా గాన్ని పునర్ నిర్మించి మరిం త బలుపేతం చేస్తుందని తె లిపారు. దళితుల హక్కు లు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని పే ర్కొన్నారు. దళితులందరూ ఐక్యం గా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తే బిజెపి గెలిచే అవకాశం ఉం డదని, కవ్వంపల్లి సత్యనా రాయణ పేర్కొన్నారు. కాంగ్రె స్ ఎస్సి విభాగం నాయకు లు, దళితులను కాంగ్రెస్ పా ర్టీ వైపు చైతన్య పరిచే విధం గా గ్రామస్థాయి నుంచి వి స్తృతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామం లో దళిత కుటుంబాలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ వి ధానాలను, సామాజిక న్యాయం కోసం పార్టీ చేస్తున్న కృ షిని వివరించాలని అన్నారు. అదిలాబాద్ జిల్లాలో ద ళితులు జనాభా 20 శాతానికి పైగా ఉందని రాబోయే ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిం చేలా ఎస్సీ విభాగం నాయ కులు సమన్వయంతో పని చేయాలని ఆయన దిశా ని ర్దేశం చేశారు. ప్రతి నియోజ కవర్గంలోఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేసి పార్టీ విజయానికి దళిత ఓటర్ల ను సమీకరించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయని ఆయన ఆరోపించారు. రా జ్యాంగ హక్కులు సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను పరి రక్షించేం దుకు దళితులు, మై నార్టీ లు, గిరిజనులు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజా స్వా మ్య సామాజిక న్యాయం వి లువలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ము ఖ్య అతిథులు మొదటగా కలెక్టర్ చౌరస్తాలోని కొమరం భీం విగ్రహానికి పూల మాల తో నివాళులు అర్పించి అ క్కడి నుండి అంబేద్కర్ చౌర స్తా లో బాబా సాహెబ్ అంబే ద్కర్ విగ్రహానికి పూల మా లతో నివాళులర్పించి అక్క డి నుండి డప్పుల చప్పుడు తో ర్యాలీగా టి ఎన్ జి ఓ గార్డెన్ లో వేదిక వద్దకు చేరు కున్నారు. వేదిక వద్ద చేరుకు న్న వేరు బౌద్ధ సంప్రదాయంలో అంబేద్కర్ చిత్ర ఫటానికి పూల తో నివాళులు అర్పించారు. అనంతరం నూత నంగా నియమించబడ్డ జిల్లా కాంగ్రెస్ ఎస్సి విభాగం కమిటీకి, నూతనంగా నియ మించ బడ్డ ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ విభాగ మండల అధ్యక్షులకు నియామక ప త్రాలు అందించారు.ఈ సందర్భంగా డీసీసీ డా నరే ష్ జాదవ్ మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగా న్ని గౌరవిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పరిపాలన పాలించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. సమాజంలోని అణగారి న వర్గాలకు రాజ్యాంగం క ల్పించిన హక్కులు, సామా జిక న్యాయం, సమాన అవ కాశాలను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. మహాత్మా గాంధీ ఆశయా లు, డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, సామాజిక సమానత్వం వంటి విలువ లను ముందుకు తీసుకెళ్ల డమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమ ని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బిఆర్ ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని గత ప్ర భుత్వ పాలనలో అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడం ము ఖ్యంగా దళితులు, బహు జన వర్గాలు తీవ్రంగా నష్ట పోయారని అన్నారు. కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చిందని రేషన్ కార్డుల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణి,మహిళలకు ఫ్రీ బస్, చేయూత పెన్షన్ లు, అర్హులైన ప్రతి పేద వారి కి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తు న్నామని, పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తూ సా మాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తోందని డీసీసీ డా నరేష్ జాదవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో కూడా దళితు లకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నామని డీసీసీ డా నరేష్ జాదవ్ తెలిపారు. డీసీసీ జనరల్ బాడీలో దళి తులకు పెద్దపీట వేయడం తో పాటు, మున్సిపల్ ఎన్ని కల్లో జనరల్ స్థానాల్లో కూ డా దళిత నాయకులకు పా ర్టీ టికెట్లు కేటాయించడం సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు ని దర్శనమని ఆయన అన్నా రు.రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్ కవ్వంపల్లి సత్యనా రాయణ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ విభాగం మరింత బలోపేతమై, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తుందని ఆయన అన్నారు . గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వర కు ఎస్సీ విభాగాన్ని మరింత పటిష్టం చేసి, దళితులు ఎ దుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని ఆదిలాబాద్ డీసీసీ ఎస్సీ విభాగ చైర్మన్ పరమేశ్వర్ కి పిలుపు ని చ్చారు.కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షే మ, అభివృద్ధి కార్యక్రమా లను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, రా జ్యాంగ పరిరక్షణ, సామా జిక సమానత్వం, దళితుల హక్కుల కోసం ప్రతి కార్యక ర్త చురుకైన పాత్ర పోషించా లని సమావేశంలో పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో సమావేశాన్ని విజయవంతంగా నిర్వహిం చిన జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పరమేశ్వర్‌ని, కార్యక్రమం విజయవంతా నికి కృషి చేసిన రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ ని డీసీసీ డా నరేష్ జాదవ్ అభినందించారు.ఈ సమావేశంలో వారి తో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బోథ్ నియోజకవర్గం ఇం చార్జి ఆడే గజేందర్, మాజీ డీసీసీ సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, ఆసిఫాబాద్ ఇంచార్జి శ్యామ్ నాయక్, అదిలాబాద్ ఎస్సి డిపా ర్ట్మెంట్ పార్లమెంట్ కోఆర్డి నేటర్ సమతా సుదర్శన్, బోథ్ మార్కెట్ చైర్మన్ మల్లె పూల సత్య నారాయణ, ఇచ్చోడ మార్కెట్ చైర్మన్ కుంరం సత్యవతి కోటేష్, జైనథ్ మార్కెట్ చైర్మన్ అశో క్ రెడ్డి, బైంసా మార్కెట్ చై ర్మన్ మోహన్ రావు,ఆత్మ డైరెక్టర్ లు కౌడాలా నారా యణ,గిమ్మ సంతోష్ రావు, సేవా దళ్ అధ్యక్షులు మోతి రామ్, మైనారిటీ అధ్యక్షులు షాహిద్ అలీ, ఓబీసీ సెల్ అ ధ్యక్షులు అంబకంటి అశోక్, సెద్మకి ఆనంద్ రావు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గిమ్మ దీపక్, చంద్రయ్య, బ్రీజు లా ల్, బొల్లారం బాబన్న, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు మల్యాల కరుణాకర్, అక్తర్ అలీ, దేవిదాస్ చారి, కాంగ్రె స్ అధికార ప్రతినిధి పసుల చంటి, జిల్లా కాంగ్రెస్ మీడి యా కోఆర్డినేటర్ మేకల జి తేందర్, కాంగ్రెస్ నాయకు లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్సేన్ సాగర్‌లో టేకాఫ్..

### ప్రకాశం బ్యారేజీలో ల్యాండింగ్.. రెండు రాష్ట్రాల సీ ప్లేన్ సర్వీసులు

హైదరాబాద్ బీ తెలుగు రాష్ట్రాల మధ్య సరికొత్త పర్యాటక శకానికి శ్రీకారం చుట్టే సీ-ప్లేన్ ప్రాజెక్టు ఊహల నుంచి ఆచరణ వైపు వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ, కేంద్రం సానుకూలతతో ఈ ప్రతిష్ఠాత్మక పథకం పట్టాలెక్కుతోంది. ఈ క్రమంలోనే, హైదరాబాద్ హుస్సేన్‌సాగర్‌లో 'వాటర్ ఏరోడ్రోమ్' ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలన పూర్తిచేశారు. హుస్సేన్‌సాగర్ నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజీ వరకు విమానంలో ప్రయాణించే అద్భుత అనుభూతిని ప్రజలకు అందించడమే లక్ష్యంగా కసరత్తు ముమ్మరమైంది. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమై ఈ ప్రతిపాదనను చర్చించారు. హుస్సేన్‌సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీ-ప్లేన్ సేవలు ప్రారంభిస్తే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య ఒక ప్రత్యేక టూరిజం సర్క్యూట్ ఏర్పడుతుందని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారు. ఈ చర్చల అనంతరం ప్రాజెక్టులో వేగం పుంజుకుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనలకు అనుగుణంగా, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) ఉన్నతాధికారుల బృందం నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపింది. సీ-ప్లేన్‌లు సురక్షితంగా టేకాఫ్, ల్యాండింగ్ అవ్వడానికి అవసరమైన వాటర్ ఏరోడ్రోమ్ పాయింట్లు, నీటి లోతు, ప్రయాణికుల రాకపోకలకు అనువైన ప్రాంతాలపై ప్రాథమిక అంచనాకు వచ్చారు. త్వరలోనే ఈ బృందం విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద కూడా ఇదే తరహా సర్వే నిర్వహించనుంది. సీ-ప్లేన్‌ల కోసం ప్రత్యేకంగా రన్‌వే అవసరం లేదు. నీటిపైనే దిగి, అక్కడి నుంచే గాల్లోకి ఎగురుతాయి. వీటి కోసం 'వాటర్ ఏరోడ్రోమ్'లను నిర్మిస్తారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఒక్కో సీ-ప్లేన్‌లో 9 నుంచి 12 మంది ప్రయాణించవచ్చు. గతంలో తెలుగు రాష్ట్రాల్లో ట్రయల్ రన్స్ జరిగినా, ఈసారి పూర్తిస్థాయి సర్వీసులు ప్రారంభించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు ఉన్నాయి. ఏఏఐ ఇచ్చే తుది నివేదిక ఆధారంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు తదుపరి చర్యలు తీసుకోనున్నాయి.

### మీ బ్రతుకంతా మత రాజకీయమే

హైదరాబాద్, ఆగస్టు 10

కేంద్ర మంత్రి బండి సంజయ్ బతుకంతా మతం పేరు చెప్పుకుని రాజకీయం చేయడమేనని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కూడా బీజేపీ నాయకులు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండుగను ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించిందని, సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారని గుర్తుచేశారు. బోనాల ఏర్పాట్లపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవించే లౌకిక ప్రభుత్వమని స్పష్టం చేశారు. హిందూ ధర్మాన్ని, ప్రాచీన ఆలయాలను కాపాడేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకంగా రూ. 2,500 కోట్లు ఖర్చు చేస్తోందని ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పునర్నిర్మాణానికి రూ. 250 కోట్లు, బాసరకు రూ. 225 కోట్లు, భద్రాచలానికి రూ. 351 కోట్లు, గోదావరి పుష్కరాల అభివృద్ధికి రూ. 1,000 కోట్లు కేటాయించామని వివరించారు. అలాగే మొయినాబాద్, వేములవాడలలో రూ. 197 కోట్లతో ఆధునిక గోశాలలను నిర్మిస్తున్నామని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆలయాల అభివృద్ధికి ఇంత భారీగా నిధులు కేటాయించారా? అని ప్రశ్నించిన ఆయన.. సంజయ్‌కి చేతనైతే కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు.

## నిరుద్యోగ యువతకు సువర్ణావకాశం



### టీసీఎస్ మెగా క్యాంపస్ డ్రైవ్

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 10, (ప్రజా జ్యోతి) జిల్లాలోని నిరుద్యోగ యువ తకు ప్రముఖ ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్), జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 11న (మంగళవారం) మెగా క్యాం పస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సో మవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా క్యాంప స్ డ్రైవ్ ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 4.00 గం టల వరకు ఆది లాబాద్ పట్టణం లోని నలంద డిగ్రీ కాలేజ్ లో నిర్వ హించనున్నట్లు తెలిపారు. 2024, 2025, 2026 సంవత్సరాల్లో డీ.కా., డీ.జశీఏ., డీ.వాఏ. డిగ్రీ పూర్తి చేసిన లే దా ఈ ఏడాది పూర్తి చేయ నున్న విద్యార్థులు ఈ డ్రైవ్‌కు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన యువత ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చా టుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు అధికారిక ప్రకటనలో పొందుపరిచిన కోడ్‌ను స్కాన్ చేసిలే లింక్ ద్వారా ముందస్తుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపస్ డ్రైవ్‌కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9502786438, 9849913061 నంబర్లను లేదా జిల్లా ఉపాధి కల్పనా అధికారిని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## బాబానగర్ సీ బ్లాక్‌లో పీడీఎస్ బియ్యంపై భారీ దాడి..

### 1,500 కిలోల బియ్యం స్వాధీనం

హైదరాబాద్ బాబానగర్ సీ బ్లాక్‌లో పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు వ్యతిరేకంగా టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ అధికారులు సంయుక్తంగా కీలక చర్యలు చేపట్టారు. వివరాల ప్రకారం.. బాబానగర్ సీ బ్లాక్‌లోని ఓ ఇంటిని పీడీఎస్ బియ్యం అక్రమ గోదాముగా ఉపయోగిస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్, సీసీఎస్ బృందాలు ఆకస్మికంగా దాడి నిర్వహించాయి. ప్రాథమిక సమాచారం మేరకు.. పేద ప్రజల నుంచి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, ఆ ఇంట్లో పెద్ద మొత్తంలో నిల్వ చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దాడి సమయంలో టాస్క్‌ఫోర్స్ బృందం ఇంటి నుంచి భారీగా పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంది. అందిన సమాచారం ప్రకారం అక్కడ సుమారు 1,400 నుంచి 1,600 కిలోల వరకు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. ఇందులో సుమారు 35 నుంచి 38 బస్తాలు ఉన్నట్లు, ఒక్కో బస్తా బరువు దాదాపు 30 నుంచి 35 కిలోలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ అధికారులు వెంటనే యాకుత్‌పురా సివిల్ సప్లైస్ అధికారులకు తెలియజేశారు. అలాగే కంచన్‌బాగ్ పోలీసులను కూడా సంఘటనా స్థలానికి రప్పించారు. సివిల్ సప్లైస్ అధికారులు అక్కడికి చేరుకుని అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని ప్రభుత్వం పేదలు, అర్హులైన లబ్ధిదారుల కోసం రేషన్ వ్యవస్థ ద్వారా అందిస్తుంది. ఈ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేయడం లేదా బ్లాక్ మార్కెట్‌లో విక్రయించడం చట్టరీత్యా నేరం. ఈ ఘటనపై కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, పోలీసులు తదుపరి దర్యాప్తు ప్రారంభించారు. ఈ అక్రమ వ్యాపారంలో ఇంకా ఎవరెవరు ఉన్నారు? పీడీఎస్ బియ్యాన్ని ఎక్కడికి తరలించేందుకు సిద్ధం చేశారు? అనే అంశాలపై పోలీసులు, సివిల్ సప్లైస్ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## భైంసాలో ఆగస్టు 13న ఘనంగా తిరంగా ర్యాలీ

### పార్టీలకు అతీతంగా నిర్వహణ..

### జాతీయ జెండాలతో కదలిరావాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ పిలుపు



బాసర ఆగస్టు 10 (ప్రజా జ్యోతి) దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటిచెప్పేలా భైంసా పట్టణంలో పార్టీలకు అతీతంగా భారీ తిరంగా ర్యాలీ నిర్వహించనున్నారు. ఆగస్టు 13, 2026న ఉదయం 9.30 గంటలకు ర్యాలీ ప్రారంభం కానుంది. భైంసాలోని వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి బస్టాండ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగనుంది. ఈ తిరంగా ర్యాలీలో భైంసా పట్టణంలోని వివిధ కుల సంఘాలు, వ్యాపారస్తులు, డాక్టర్స్ అసోసియేషన్, అడ్వకేట్లు, పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు, విద్యార్థులతో పాటు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, హిందూ వాహిని తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి చేతిలో జాతీయ జెండా ఉండాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ కోరారు. ప్రతి ఒక్కరూ ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ ఐక్యతను చాటేలా భైంసా పట్టణం మొత్తం తిరంగామయం కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## వడ్యాల్ గ్రామంలో సీసీ కెమెరాలు ఎత్తుకెళ్లిన దుండగులు



లక్ష్మణ చాంద, ఆగస్టు 10(ప్రజా జ్యోతి) గ్రామ విడిసి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ముందు శివాజీ చౌక్ లో ఏర్పాటు చేసిన సోలార్ కెమెరాలు ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి ఎత్తుకెళ్లారు. పోలీసులకు ఫిర్యాదు చేయ నున్నట్లు సర్పంచ్ నరేష్, విడిసి కోశాధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## టీపీసీసీలో నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు..

### సామాజిక సమతుల్యతకు ప్రాధాన్యం

హైదరాబాద్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) నిర్మాణంలో ముఖ్యమైన మార్పులు రాబోతున్నట్లు కనిపిస్తోంది. పార్టీ అధికార వర్గం ఒకే వ్యక్తి చేతుల్లో అధికారం కేంద్రీకరించకుండా, వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే దిశగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో కుల, వర్గ సమతుల్యతను కాపాడుకోవాలని వ్యూహాత్మకంగా టీపీసీసీ అడుగులు వేస్తోంది. పార్టీ ఇన్‌చార్జి మీనాక్షి ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలోనే ఈ విషయం ప్రధానంగా చర్చకు వచ్చింది. ఏఐసీసీ స్థాయి నుంచి టీపీసీసీలో నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించాలనే ప్రతిపాదనకు అంతా ఓకే చెప్పారు. ఇది స్థానిక నాయకత్వం, కేంద్ర నాయకత్వం మధ్య సమన్వయంతో జరుగుతున్న ప్రక్రియను సూచిస్తుంది. కేవలం ఒక చీఫ్‌పైనే భారం పడకుండా, బహుళ నాయకత్వ నమూనాను అమలు చేయాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది